నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కర్నూలు | నంద్యాల
మంగళవారం | 25 మార్చి 2025 | పేజీలు 8

### యువత బెట్టింగ్ మాయలో పడి
# జీవితాన్ని నాశనం చేసుకోవద్దు


జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** బెట్టింగ్ మాయలో పడి తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐపిఎల్ టి20 క్రికెట్ మ్యాచ్‌లను ఆసరాగా తీసుకుని అమాయక ప్రజలను మోసగించేందుకు క్రికెట్ బెట్టింగ్ ముఠాలు యాక్టివ్‌గా పనిచేస్తున్నాయని తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ లాభాలు సాధించవచ్చుఅనేఆశ చూపిస్తూ ఈ ముఠాలు ఎందరో యువతను,సామాన్యులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయన్నారు. బెట్టింగ్ మాయలో పడకుండ చట్టబద్ధమైన మార్గాల్లో యువత జీవనం సాగించాలన్నారు. నిజమైన సంపాదన మీ శ్రమ,నైపుణ్యం, తెలివితేటలపై ఆధారపడి ఉంటుందన్నారు.

## మహానంది క్షేత్రంలో
# కన్నడీగులకు అడుగడుగునా కష్టాలే

- వసతులు ఏర్పాట్లలో విఫలమైన అధికారులు


ఆలయం ముందు భాగంలో సేదతీరుతున్న కన్నడీకులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో కన్నడ భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారనే చెప్పొచ్చు. సుదూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలతో కన్నడీకులు క్షేత్రానికి చేరుకుంటే వారు నిద్రించేందుకు సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పర్వదినం కంటే ముందు 10 రోజుల నుంచి కన్నడీకులు మిగతా 2లో

## మల్లన్న చెంతకు
# కన్నడీగుల పాదయాత్ర

- ఆడపడుచు భ్రమరాంబ దేవికి పల్లకీలో పసుపు,కుంకుమలు
- నల్లమల గుండా కాలినడకన వేలాది కన్నడ భక్తజనం
- కొనసాగుతున్న 901 ఏళ్ల పాదయాత్ర సాంప్రదాయం
- అటవీ మార్గంలో కన్నడీగులకు అడుగడుగున సేవలు


కర్రల సహాయంతో నడుస్తున్న కన్నభక్తుడు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మమ్మును ఆదుకోవా.. మల్లయ్య, చేరుకుంటాం... మల్లయ్య అంటూ శ్రీశైలం మల్లన్నను అడుగడుగునా స్మరిస్తు కన్నడ, మహారష్ట్ర భక్తులు పాదయాత్రగా వెళ్తున్నారు. శ్రీశైల భ్రమరాంబిక దేవిని తమ ఇంటి ఆడపడచుగా, శ్రీమల్లికార్జున స్వామి వార్లను అల్లుడిగా భావించి కన్నడిగులు ఉగాది పర్వదినానికి పసుపు కుంకుమలను శిరస్సుపై మోస్తు నల్లమల గుండా కాలినడకన శ్రీగిరి చేరేందుకు ముందుకు సాగుతున్నారు. ఉగాది ఉత్సవాలకు తమ ఆడపడుచును కనులార తనవితీరేంత వరకు వీక్షించేందుకు మండుటెండలను సైతం లెక్కచేయకుండా ఆదుకో మల్లయ్య, మమ్ము రక్షింపు మల్లయ్య అంటూ మిగతా 2లో


అమ్మవారికి పసుపు కుంకుమను పల్లకీలో తీసుకెళ్లుతున్న దృశ్యం


శ్రీశైలం పాదయాత్రగా వెళ్తున్న కన్నడ భక్తులు

### గత వైసీపీ పాలనలో చౌడేశ్వరీదేవి ఆలయం
# అభివృద్ధికి నోచుకోలేదు..


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బి.సి

6లో

- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి
- దేవాలయాలను ఆధ్యాత్మిక టూరిజం కేంద్రాలుగా తీర్చిదిద్దుతాం
- నందవరం చౌడేశ్వరీదేవీ ఉగాది ఉత్సవాల సమీక్షలో పాల్గొన్న మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి
- రూ.12 లక్షల సొంత నిధులతో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు

# క్షయవ్యాధిని నిర్మూలిద్దాం..

- జేసీ డా., బి.నవ్య

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** క్షయవ్యాధిని నిర్మూలిద్దామని ఇందుకు ప్రతిఒక్కరు సహకరించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ నుండి ఆసుపత్రిలోని లెక్చరర్స్ గ్యాలరీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జెసి నవ్య జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం లెక్చరర్స్ గ్యాలరీలోడిఎంఅండ్‌హెచ్‌ఓ శాంతికళ, మిగతా 2లో


జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జెసి నవ్య

## అనుమతులు ..
# అవసరమా..?


315 సర్వే నెంబర్‌లో అనుమతులు లేకుండా ప్లాట్లు వేసిన రియాల్టర్లు

- రాజకీయ అండ చూసుకో..వెంచర్లు వేసుకో..
- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వెంచర్లు
- కుడా అనుమతులు తీసుకోరు..
- అధికార పార్టీ నాయకుల అనుమతులే సరి..
- కోట్లు గుమ్మరించి పొలాలు కొనుగోళ్ళు చేస్తారు
- ల్యాండ్ కన్వర్షన్ చేసుకోరు..
- పంచాయతీ ఆదాయానికి గండికొడుతున్న రియాల్టర్లు..

2లో

సూర్య

మంగళవారం | 25 మార్చి 2025

# మల్లన్న చెంతకు కన్నడీగుల పాదయాత్ర

(మొదటి పేజి తరువాయి)

పాదయాత్రగా వెళ్తున్నారు. శ్రీగిరి, శ్రీపర్వతం ఈ రెండు పర్యాయపదాలైనా శ్రీ మల్లికార్జునుడు భ్రమరాంబదేవితో విడదీయ రాని బంధం ఉన్న పవిత్ర రూపాలు. రూపాలు ఏవైనా శ్రీశైల పర్వతంపై తమ ఇంటి ఆడపడుచు భ్రమరాంబ దేవి పతి పరమశివుడు మల్లన్నతో ఉంటున్న ఇంటికి అథిత్యం కోసం అడువులను దాటుతూ వెళ్తున్నారు. కర్నాటక వాసులు, ఆ పొరుగునే ఉన్న మహారాష్ట్ర భక్తులు సైతం వెంట కదులుతున్నారు. మహాపర్వదినం ఉగాది నాటికి ఆది దేవున్ని పూజించాలనే సంకల్పంతో వేలాది మంది కన్నడ, మహారాష్ట్ర భక్తులు ఆత్మకూరు నల్లమల అడవుల గుండా కాలినడకన వెళ్తునారు. భూమండలానికి నాభిస్థానంగా పురాణాలు చెబుతున్న శ్రీశైలం క్షేత్రంలో చెంచులు పూజలు నిర్వహించే వారు. తమ ఇంటి ఆడపడుచుగా భావించి శ్రీభ్రమరాంబిక దేవిని దర్శించి పండుగకు ఆహ్వానించేందుకు ఎంతో ఉత్సాహంతో చీరసారెతో సమర్పించేందుకు వెళ్తున్నారు. 901 సంవత్సరాల నుంచి కొనసాగుతున్న సాంప్రదాయాన్ని కాపాడుతూ కన్నడికులు ఎంతో భక్తి శ్రద్దలతో శ్రీశైలానికి తరలివెళ్తున్నారు. ఎండలను సైతం లెక్కడ చేయకుండా శ్రీగిరివైపు అడుగులు వేస్తున్న కన్నడ భక్తులకు అటవీ మార్గంలో అడుగడుగున ట్రస్టులకు చెందిన వారు, దాతలు పలు రకాల సేవలు అందిస్తు తరిస్తున్నారు. అన్నదానం, అల్పాహారం, శీతలపానీయాలు భక్తులకు అందిస్తు ఉచిత వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేశారు. తర తరలా ఆచారా వ్యవహరాలను, భక్తి భావాన్ని పెంపొందించుకొని చిన్నారులు మొదలు వయో వృద్దుల వరకు శ్రీశైలానికి కాలినడకన చేరుకోవడం ప్రతి ఏడు ఉగాది ఉత్సవాల్లో ప్రత్యేకత.



రోడ్డు మార్గాన పాదయాత్రగా వస్తున్న కన్నడ భక్తులు



కన్నడ భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

# మహానంది క్షేత్రంలో కన్నడీగులకు అడుగడుగునా కష్టాలే

(మొదటి పేజి తరువాయి)

వేలాదిగా శ్రీశైలం, మహానంది క్షేత్రాలను దర్శించుకుంటారు. ఇది గత కొన్నేళ్లుగా వస్తున్న సాంప్రదాయం. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు ఏర్పాట్లు చేయాల్సి ఉంది. అయితే ఎక్కడా సరైన వసతులు లేక కన్నడీకులు ఇబ్బందులు పడుతూ దేవస్థానం అధికారులపై తమదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున క్షేత్రానికి వచ్చిన వేలాది మంది భక్తులు ఆలయం ముందు ప్రాంగణంలో నిద్రిస్తూ దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పగటి పూట నంది సర్కిల్ ప్రయాణ ప్రాంగణంలో నిలువ నీడ లేక మండే ఎండకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక గాజులపల్లె దారి వైపు అయితే ఎక్కడా త్రాగునీటి కొలాయి కనిపించదు. టెలిఫోన్ కార్యాలయం పక్కనున్న కొలాయిలను బురదమయం అవుతుందన్న సాకుతో పూర్తిగా తొలగించారు. అక్కడ నుంచి మొదలు గాజులపల్లె టోల్‌గేట్ వైపు ఎక్కడా త్రాగునీటి కొలాయి కనిపించదు. కేవలం పోచా విశ్రాంతి భవనం వద్ద కొలాయిలను ఏర్పాటు చేశారు. అవి కనిపించకపోవడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా కర్ణాటక, మహారాష్ట్రల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం సరైన వసతులు కల్పించాలని ప్రజలు, భక్తులు కోరుతున్నారు. ధనార్జనే ధ్యేయంగా కాకుండా భక్తుల సేవలో తరించాలని హిందూ పరిరక్షణను కాపాడాలని భక్తులు కోరుతున్నారు.

# విద్యార్థులు పది పరీక్షను ప్రశాంతంగా రాస్తున్నారు

**★ బెంచీలు అమ్ముకొవడం అభియోగంపై సమగ్ర విచారణ చేస్తాం:డిఈఒ**

**హొళగుంద,మేజర్‌న్యూస్:** విద్యార్థులు పదవ తరగతి పరీక్షను ప్రశాతంగా రాస్తున్నారని జిల్లా విద్యాశాఖాధికారి శ్యామూల్ పాల్ అన్నారు.ఈ నెల 17వ తేదిన ప్రారంభం అయిన పదవ తరగతి పరీక్షలను రాసే హొళగుంద ఉన్నత పాఠశాలలో ఏ,బి సెంటర్లకు బెంచీల సౌకర్యం కల్పించకపోవడంతో నేలపై కూర్చుని పరీక్షను రాస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్,డిఈఒకు ఫిర్యాదు చేశారు.ఉన్న బెంచీలు గతంలో ఎలాంటి టెండర్ వెయకుండా అమ్ముకొవడంతో విద్యార్థులకు బెంచీలు కరవు అయ్యాయని అభియోగంతో ఫిర్యాదు చేయడం జరగింది,ఆదే విషయం 18వ తేదిన సూర్య దినపత్రికలో వార్త రావడంతో స్పందించిన డిఈఒ విద్యార్థులకు బెంచీలను ఏర్పాటు చేయాలని మండల అధికారులకు ఆదేశించారు.ఏ.బి సెంటర్లలో బెంచీలు ఏర్పాటు చేయడంతో రెండవ పరీక్షల నుండి విద్యార్థులు బెంచీల సౌకర్యంతో హ్యాపీగా పరీక్షను రాస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.ఆ మేరకు సోమవారం అన్ని పరీక్ష కేంద్రాలను డిఈఒ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్బంగా ఆయన విలేకరులతో మాట్లాడారు.విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలను రాస్తున్నారన్నారు.బెంచీలు అమ్ముకున్నారని వచ్చిన అభియోగంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని అడిగినదానికి స్పందించిన ఆయన మాట్లాడుతు ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయని పరీక్షలు జరిగేతప్పుడు ఎలాంటి విచారణ చెయకూడదన్నారు.పరీక్షలు ముగిసిన వెంటనే సమగ్ర విచారణ చేసి చర్యలు చేపడుతామన్నారు.ఆయన వెంట ఎంఈఒలు సత్యానారాయణ,జగన్నాథం ఉన్నారు.



# అనుమతులు..అవసరమా..?

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** రాబోయే తరాలకు ఎకరాల భూమి కొనలేకపోయినా కాస్త రెండు, మూడు సెంట్ల స్థలమైన కొందామనుకునే మద్యతరగతి ప్రజల ఆసరాని కొందరు రియాల్టర్లు క్యాష్ చేసుకుంటున్నారు. అదేవిధంగా పచ్చని పొలాలను సైతం రైతులకు డబ్బులు ఎరజూపి ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు అవసరం లేకుండా, కేవలం స్థానికంగా ఉన్న అధికార పార్టీ రాజకీయ నాయకుల అండతో విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ పొలాలను కొని వెంచర్లు వేస్తున్నారు. స్థానిక గ్రామ పంచాయితీ అనుమతులు ఉండవు, అదేవిధంగా కుడా అనుమతులు అస్సలే ఉండవు, కాని ప్లాట్లుగా వేసి ప్రజలకు అమ్మేస్తున్నారు రియాల్టర్లు. లోకల్ అధికార పార్టీ నాయకుల అండ ఉంటే చాలు ఎవ్వరి అనుమతులు అవసరం లేదంటూ వెంచర్లను వేస్తూ ఇటు కుడాకు, అటు గ్రామ పంచాయితీ ఆదాయానికి లక్షల రూపాయలలో గండికోడుతున్నారు.

ప్యాపిలి గ్రామ పంచాయితీ పరిధిలో పాటు మండల పరిధిలోని గ్రామాలలో కూడా కొందరు రియాల్టర్లు వారి డేగకన్నును పొలాలపై వేస్తున్నారు. అక్కడి రైతులకు మాయమాటలు చెప్పి, అధికంగా డబ్బులు ఇస్తామంటూ, పంటలు పండే పరిస్థితి లేదని, పండినా గిట్టుబాటుధర ఉండదు అంటూ నమ్మబలికి వారి నుండి తక్కువ ధరకే భూములు కొని, వాటిని ఎటువంటి అనుమతులు లేకుండా వెంచర్ల రూపంలో ప్లాట్లుగా వేసి ప్రజలకు అమ్మేస్తున్నారు. ప్యాపిలి గ్రామ పంచాయితీ పరిధిలోని కలచట్ల రోడ్డులోని రెడ్డికోళ్ళ ఫారం వెనకాల ఉన్న సర్వే నెంబర్-315లో అనుమతులు లేకుండా కొందరు రియాల్టర్లు ప్లాట్లు వేసి విక్రయాలు మొదలెట్టారు. అదేవిధంగా ప్యాపిలిలోని పెద్దపూదిళ్ళ రోడ్డు, బీసి కాలనీ, హరిజనవాడ, నడిమిగేరిలో సైతం ఎటువంటి గ్రామ పంచాయితీ గాని, కుడా అనుమతులు గాని లేకుండి వెంచర్లు వేసి అమ్మేస్తున్నారు. ఇలా పట్టణంతోపాటు, మండల పరిధిలో రియాల్టర్లు రోజుకొక వెంచర్లను పుట్టగొడు గుల్లా పుట్టించేస్తున్నారు.




వెంచర్ యొక్క నమూనా

**అనుమతులు ఇవ్వలేదు..**

**శివశంకర్‌గౌడ్, ఈఓ, :** ప్యాపిలి గ్రామ పంచాయితీ పరిధిలో గాని, గ్రామాలలో గాని వెంచర్లు వేయడానికి గ్రామ పంచాయితీ నుండి ప్రస్తుతం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. ఒకవేళ రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుడా అనుమ తులు తీసుకుంటే,ఆ విషయం మా దృష్టికి రాలేదు. వారు కుడా నుంచి అనుమతులు తెచ్చుకుంటే సరిపోతుంది. అలా కాదని ఎటువంటి అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తే అవి అక్రమంగా వేసినవే.



ఈఓ శివశంకర్‌గౌడ్

# వాసవీ జాగృతి గవర్నర్‌గా బింగుమళ్ళ శ్యామ్‌సుందర్ గుప్తా

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** వాసవీ జాగృతి గవర్నర్‌గా బింగుమళ్ళ శ్యామ్‌సుందర్ గుప్తా నియమితులయ్యారు. ఇంటర్నేషనల్ ప్రసిడెంట్ డా. తిరువీధి వేణుగోపాల్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆదివారం ఏలూరులో జరిగిన ప్రమాణ స్వీకారంపై గుప్తా సోమవారం నంద్యాలో విలేఖరులతో మాట్లాడారు. జిల్లా క్యాబినెట్ సెక్రటరీగా మల్లిపెద్ది నాగరాజు, కోశాధికారిగా బొగ్గరపు ధనుంజయ, ఉప గవర్నర్‌గా శ్రీ రామ సుబ్రమణ్యం, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్‌గా కల్కి సతీష్‌కుమార్, జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్‌గా నెల్లూరు రామకృష్ణ , జిల్లా సహాయ కార్యదర్శిగా కొవ్వూరు నాగేంద్ర ప్రసాద్, డిప్యూటి గవర్నర్‌గా బొగ్గరపు పుష్పలత, జోన్ చైర్ పర్సన్‌గా బచ్చు విజయకుమారి, జోన్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్‌గా బొగ్గరపు జనార్ధన్‌ను అధ్యక్షులు నియమించినట్లు తెలిపారు.



గవర్నర్ బింగుమళ్ళ శ్యామ్‌సుందర్ గుప్తా

# క్షయవ్యాధిని నిర్మూలిద్దాం..

(మొదటి పేజి తరువాయి)

లెప్రసీ,క్షయ వ్యాధి జిల్లా వైద్యాధికారి భాస్కర్, జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రిలు పాల్గొన్నారు. అంతకుముందు క్షయవ్యాధి వారోత్సవాల సందర్భంగా అవును మనమందరం క్షయవ్యాధిని అంతమొందిస్తాం, కట్టుబడి, పెట్టుబడి అనే సేవలపై క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఎంబిబిఎస్(యూజీ) కోర్సులలో కర్నూలు మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పాల్గొన్నారు. అందులో గెలుపొందిన వారికి ఉత్తమ బహుమతులను అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గతంతో పోలిస్తే రాష్ట్రం,జిల్లాలో క్షయవ్యాది తగ్గిందని వ్యాధి ఉన్న వారు సరైన మందులు వాడితే జిల్లాలో క్షయవ్యాధిని నిర్మూలించవచ్చుని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్, మోక్షేశ్వరుడు, వెంకటరమణ,మల్లికార్జునరెడ్డి తదితరులున్నారు.

# సిల్వర్‌జూబ్లీ కళాశాలలో రెండ్రోజుల జాతీయ సదస్సు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల, ఎకనామిక్స్ డిపార్ట్‌మెంట్ ఆద్వర్యంలో 'ఎంపవరింగ్ రూరల్ కమ్యూనిటీస్ ఎంప్లాయిమెంట్ ఆపర్చునిటీస్ ట్రాన్స్‌ఫార్మటివ్ స్ట్రాటెజిస్' అనే అంశం మీద రెండ్రోజులు జాతీయ సదస్సును జ్యోతి ప్రజ్వళన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు డాక్టర్ వివి సుబ్రమణ్య కుమార్ అధ్యక్షత వహించి సదస్సునుద్దేశించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి అయితే దేశం అభివృద్ధి అవుతుందన్నారు. ఈ సదస్సులో పత్ర సమర్పణ చేయడానికి 130పత్రాలు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ అంశాలన్నీ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సదస్సు సంచాలకులు డాక్టర్ ఎల్లా కృష్ణ సదస్సు యొక్క ఉద్దేశాలను, లక్ష్యాలను తెలియజేశారు. ముఖ్యఅతిథి క్లస్టర్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంత అభివృద్ధికి నేటి జాతీయ సదస్సు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.



జ్యోతి ప్రజ్వళన చేసి జాతీయ సదస్సు ప్రారంభిస్తున్న దృశ్యం

విశిష్ట అతిథి రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ రూరల్ ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం చేపట్టిన స్కీంలను గురించి ఎంతో వివరంగా తెలియజేశారు. గౌరవ అతిథి ఆచార్య జి చంద్రశేఖర్, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ ఎకనామిక్స్ డిపార్ట్‌మెంట్ రిటైర్డ్ విభాగాధిపతి, ఆచార్య శ్రీనివాసమూర్తి, డైరెక్టర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ హైదరాబాద్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బిఆర్ ప్రసాద్‌రెడ్డిలు కీలక ఉపన్యాసాలు చేశారు. అనంతరం అతిథులకు శాలువా, మొమెంటోలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాల్లోని అధ్యాపకులు, పత్ర సమర్పకులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బి నాగన్న డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సూపర్‌సిక్స్ పథకాలు, రేషన్ కార్డులు, పించన్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఎం మండల నాయకులు మధుసూదన్ అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిప్రతం అందించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి నాగన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10నెలలు కావస్తున్నా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, 18సం॥లు నిండిన ప్రతి మహిళకు రూ. 1500లు, ఉచిత బస్సు హామీ ఏమైందని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాం నుండి అనేకమంది రేషన్‌కార్డులు, పించన్లు లేక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. తాగునీటి కొరత లేకుండ చర్యలు చేపట్టాలని, సిసిరోడ్లు, డ్రైనేజీలు వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ విద్యాసాగర్ మాట్లాడుతూ తమ వద్ద పరిష్కారమయ్యే సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వ పథకాల సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మాసుం భాష, సలాంభాష, దానమయ్య, సిద్దయ్య,ఆకుల మధు,ప్రజలు శ్రీరాములు, వాన్సేన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజలు సమయం ఇవ్వాలి

## – నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు



ప్రజా ఫిర్యాదులు తీసుకుంటున్న కమీషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రజలు అధికారులకు నిర్ధిష్ట సమయం ఇవ్వాలని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17అర్జీలు రాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ యన్ చిన్నరాముడు, ఎస్ఈ రాజశేఖర్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె విశ్వేశ్వర్‌రెడ్డి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, సూపరింటెండెంట్ వాజిద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారినాగరాజు,టిడ్కో అధికారి పెంచలయ్య పాల్గొన్నారు.

# నేడు వేలం పాట

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** 2025-26సంవత్సరమునకు ఓర్వకల్ గ్రామ పంచాయతీకి సంబంధించిన బండ్లమెట్ల, పంచాయతీ రూములు-4లను నేడు మంగళవారం ఉదయం 11గంటల నుండి పంచాయతీ కార్యాలయం రచ్చకట్ట ఆవరణంలో వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. విస్తరణ అధికారి సమక్షంలో ఈ వేలంపాటలు వేయబడునన్నారు. పంచాయతీ వారు ప్రకటించిన మార్కెట్ గజిట్ నోటిఫికేషన్‌లోని షరతుల మేరకు ఆయా పద్దులకు చూపబడిన వేలం డిపాజిట్లు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు.

# ఐఎస్‌కెవో పరీక్షలో నారాయణ విద్యార్థుల ప్రతిభ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** కౌన్సిల్ ఫర్ న్యూట్రింగ్ అకాడమిక్ పొటెన్షియల్ ఇన్ స్టూడెంట్ సంస్థ నిర్వహించిన ఇంటర్‌నేషనల్ సొసైటీ ఫర్ నాలెడ్జ్ ఆర్గనైజేషన్(ఐఎస్‌కెవో) పరీక్షల్లో స్థానిక మాధవ నగర్‌లోని నారాయణ పాఠశాల విద్యార్థులు ఆల్ ఇండియా స్థాయిలో ప్రతిభ కనబరి చారని ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ తెలిపారు. స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ భాష ఆదేశాల మేరకు సోమవారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నిర్వహించిన అభినందన సభలో ప్రిన్సిపల్ పాల్గొని మాట్లాడారు. ఐఎస్‌కెవో పరీక్షలో సబ్జెక్టులపై ప్రశ్నలు, ప్రపంచం, చరిత్ర, సంస్కృతి ఇతర అంశాల గురించి జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు ప్రస్తావించా రన్నారు. అందులో పాల్గొన్న విద్యార్థులు అర్హత సాధించి నెక్స్ట్ లెవెల్‌కు స్థానం పొందగా, ఆల్ ఇండియా స్థాయిలో చాకలి అరవింద్(3వ ర్యాంక్), దూదేకుల సాదియా(15), కుశ్వంత్(18), అభయ్ రామ్(23) ర్యాంకులు కైవసం చేసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సంస్థ మెడల్స్, సర్టిఫికేట్స్ అందచేస్తారన్నారు. కార్యక్రమంలో ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరి పాల్గొన్నారు.



# ప్రత్యేక ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండలంలో 25వ తేదీ నుంచి ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు కోరారు. 25వ తేదీన తుడుమలదిన్నె గ్రామస్థుల కోసం ఇంజేడు సచివాలయంలో, 26వ తేదీన ఆర్ జంబులదిన్నె గ్రామస్థుల కోసం పెద్ద ఎమ్మనూరు గ్రామ సచివాలయంలోనూ, 27వ తేదీన మాయలూరు గ్రామస్థుల కోసం హరివరం సచివాలయంలోనూ, 28వ తేదీన కొండుపల్లె గ్రామస్థుల కోసం పెద్ద ఎమ్మనూరు గ్రామ సచివాలయంలోనూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కేంద్రాలు పని చేస్తాయని అన్నారు. ఇప్పటి వరకు ఆధార్ కార్డులో తప్పులను సవరించుకోని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

# సాధారణ ప్రసవం ముద్దు - సిజేరియన్ వద్దు

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** గర్భిణీలు సాధారణ ప్రసవాలపై మొగ్గు చూపాలని డాక్టర్ సాగరిక అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సిజేరియన్ వద్దు సాధారణ ప్రసవాలే ముద్దు అంటూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వాల్ పోస్టర్‌ను స్థానిక వైద్య వైద్యశాలలో ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సాధారణ కాన్పుల సంఖ్య పెరగాలంటే సిజేరియన్ వద్దని,వాటి వల్ల తల్లి ఆరోగ్యం, ఆర్థిక పరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని,సాధారణ కాన్పులతోనే తల్లి ,బిడ్డ ఆరోగ్య సంరక్షణతో పాటు వెనువెంటనే బిడ్డకు పాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. సిజేరియన్ కాన్పులు అయితే బిడ్డకు పాలు 2 లేదా3 రోజులకు వచ్చే అవకాశం ఉండడంతో డబ్బా పాలకు అలవాటు పడితే బిడ్డ ఎదుగుదలతో పాటు తల్లి ఆప్యాయత, అనురాగాలు దూరమయ్యే పరిస్థితి తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు.సాధారణ కాన్పుల వల్ల బిడ్డ, తల్లి ప్రేమ మాధుర్యానుభూతి పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఆసుపత్రి స్టాఫ్ నర్సులు గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.



సాధారణ ప్రసవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరణ చేసిన డాక్టర్ సాగరిక

# సమాజ నిర్మాణంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మంచి వ్యక్తిత్వం సంతరించుకుని సమాజ నిర్మాణంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు అమీర్ ఫహద్ పిలుపునిచ్చారు. సంస్థాగత పర్యటనలో భాగంగా ఆయన నంద్యాల యూనిట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు సినిమాలకు, సెల్‌ఫోన్‌లకు బానిసల వుతున్నారని అన్నారు. విద్యార్థులు వ్యక్తిత్వంపై దృష్టి సారించాలని అన్నారు. అనంతరం స్థానిక జేఐహెచ్ అధ్యక్షులు అబ్దుల్ సమద్ మాట్లాడుతూ నైతికంగా దిగజారిపోతున్న సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత యువత, విద్యార్థులపై ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాజిమె జిల్లా జకరియా, ఎస్ఐఓ యూనిట్ అధ్యక్షులు ఇందాదుల్లా, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

# క్షయవ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మన దేశాన్ని క్షయ వ్యాధి రహిత దేశంగా మార్చడానికి అందరి సహకారం అవసంమని ఉయ్యాలవాడ పీహెచ్‌సీ వైద్యులు వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయవ్యాధిపై వైద్య సిబ్బంది కేంద్రానికి వచ్చిన రోగులతో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. గ్రామాల్లోని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల ద్వారా ఈ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఇప్పటికే సర్వేలు కూడా చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో దస్తగిరి, రమేష్, సూపర్ వైజర్ రామచంద్రుడు, పీహెచ్ఎన్ లక్ష్మి దేవి, స్టాప్ నర్స్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

# క్షయ రహిత సమాజానికి కృషి

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** క్షయ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ భావన రెడ్డి,డాక్టర్ సవిత లు తెలిపారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ క్షయ అంటువ్యాధి అని, ఇది గాలి ద్వారా ఇతరులకు వ్యాప్తి చెందుతుందని తెలిపారు. మైక్రో బ్యాక్టీరియా ట్యూబర్ క్లోసిస్ అనే బ్యాక్టీరియా ద్వారా ఈ వ్యాధి సోకుతుందని, ముఖ్యంగా ఊపిరితిత్తులపై ప్రమాదం చూపుతుందని అన్నారు.సకాలంలో క్షయకు చికిత్స పొందాలని, లేదంటే మందులకు కూడా లొంగని మొండి వ్యాధిగా మారుతుందని హెచ్చరించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, ఛాతిలో నొప్పి వంటి లక్షణాలు ఉంటే అశ్రద్ధ చేయకుండా ప్రభుత్వాస్పత్రిలోని టిబి కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. సకాలంలో చికిత్స చేసుకుంటే దీన్ని పూర్తిగా నివారించవచ్చన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు తెలిపారు.అనంతరం ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ మాధవి, సిబ్బంది శివన్న, ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యాధికారులు,సిబ్బంది

# కేసీ చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలి

- నష్టపోతున్న ఆళ్ళగడ్డ రైతాంగం
- నిర్లక్ష్యం వహించే అధికారులు పక్కకు తప్పుకోవాలి
- ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



పొన్నాపురం వద్ద కేసీకెనాల్ నీటి మట్టాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



అధికారులతో వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో:** కేసీకెనాల్ చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమి అఖిలప్రియ అన్నారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో కేసీకెనాల్ కింద లక్షకుపైగా ఎకరాలలో సాగులో ఉందని అన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు నీరు అందక రైతన్నలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయకట్టు రైతులకు నీరు అందించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులు పక్కకు తప్పుకోవాలని సూచించారు. సోమవారం ఆమె అధికారులతో కలిసి కేసీ కెనాల్ వెంట పర్యటించారు. నంద్యాల శివారుల్లోని పొన్నాపురం వద్ద నీటి మట్టాన్ని పరిశీలించి అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 5 అడుగుల మేర నీరు ఉండాలని, కానీ 3 అడుగుల నీరు మాత్రమే ఉండటంతో అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ కేసీకెనాల్ జిల్లాలోని రైతులకు ప్రధాన ప్రాజెక్టు అని అన్నారు. లక్షల ఎకరాలలో రైతులు సాగు చేస్తారని అన్నారు. ముఖ్యమంత్రి రైతులు నీరు అందక ఇబ్బంది పడకూడదని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందాలంటే పై నుంచి గేజి మెయిటెన్స్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పుడే రైతులు సంతోష పడతారని అన్నారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో రైతులకు నీరు అందడం లేదని అన్నారు. ఇదే విషయాన్ని అసెంబ్లీలో మాట్లాడటం జరిగిందని అన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటామని అన్నారు. అధికారులు పొన్నాపురం వద్దకు 5 అడుగుల నీటి మట్టం తెప్పించుకోవాలని ఆదేశించారు. ప్రతిపక్ష నాయకులు ప్రెస్ మీట్‌లకే పరిమితం అయ్యారని అన్నారు. మా గురించి మాట్లాడటమే వారికి విధిగా మారిందని అన్నారు. రైతులకు నీరు అందడంలేదని ఏ రోజైనా అధికారులను ప్రశ్నించారని అని చెప్పుకొచ్చారు.

## ఫిర్యాదుల పై దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించండి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి నాణ్యతతో పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ , డీఆర్వో రామునాయక్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించడంతో పాటు ఫిర్యాదుదారుల నుంచి అభిప్రాయాలు సేకరించాలన్నారు. జిల్లాలో దాదాపు 30వేల అర్జీలు పరిష్కరించామని తెలిపారు. ఈకార్యక్రమంలో 203మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. వేసవి తీవ్రత దృష్ట్యా పిజిఆర్ఎస్ కార్యక్రమం ఉదయం 9.30ల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## డ్రైనేజి లీకేజి సమస్యలను సత్వరమే పరిష్కరించండి – మంత్రి బి.సి



**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలో డ్రైనేజి లీకేజి సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పట్టణంలో ఎన్.జి.ఒ కాలనీలో రోడ్లపై మురుగునీరు ప్రవహించడాన్ని గమనించిన మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అధికారులపై మండిపడ్డారు. డ్రైనేజి కాల్వల్లో చెత్తాచెదారంతో నిండిపోవడంతో మురికి నీరు రోడ్లపై ప్రవహించి పరిసరాలు అపరిశుభ్రంగా మారితే దోమలు , కీటకాలు పెరుగుతాయని తద్వార అంటు వ్యాధులు వ్యాపించి విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి తక్షణమే మురుగు నీరు రోడ్లపై రాకుండా చర్యలు చేపట్టాలన్నారు.

## హత్య కేసులో నిందితులు అరెస్టు



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ మంద జావళి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని బండిఆత్మకూరు మండలంలో జరిగిన సుధాకర్‌రెడ్డి హత్య కేసులో నిందితులను 48 గంటల్లో అరెస్టు చేసినట్లు ఐపీఎస్ అధికారిణి, ఏఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ తెలిపారు. నంద్యాల రూరల్ కార్యాలయంలో సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐలు జగన్‌మోహన్, రామ్మోహన్‌రెడ్డిలతో కలిసి విలేఖరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈనెల 22వ తేదీన మండలంలోని జీసీపాలెం నుంచి నారాయణాపురం గ్రామాల మధ్య బొగ్గుల కాల్వ అలుగు వద్ద సుధాకర్‌రెడ్డి అతి కిరాతకంగా హత్యకు గురయ్యారని అన్నారు. సోమవారం హత్య ఘటనలో పాల్గొన్న నలుగురు నిందితులను మండలంలోని పెద్దదేవళాపురం గ్రామ పరిసరాలలో ఏక శిల అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఉన్న నీళ్ళ ట్యాంక్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. జి.లింగాపురం గ్రామానికి చెందిన గుర్రాల రామస్వామి, గుర్రాల శివన్న, గుర్రాల తిరుపాలు, గుర్రాల లక్ష్మన్నలను అరెస్టు చేశామని అన్నారు. నిందితులు తండ్రి, కొడుకులని అన్నారు. 2015 నుంచి నిందితులకు, మృతుడికి మధ్య ఇంటి స్థలం విషయంలో మనస్పర్థలు ఉన్నాయని అన్నారు. కోర్టు ద్వారా సుధాకర్‌రెడ్డి స్థలాన్ని దక్కించుకున్నారని అన్నారు. నిందితులకు స్థలం లేదని రెవెన్యూ అధికారులు నిర్ధారించారని అన్నారు. దీంతో సుధాకర్‌రెడ్డిని అడ్డుతొలగించుకోవా లని నిందితులు నిర్ణయించుకొని పథకం వేశారని అన్నారు. ఒక రోజు ముందు రెక్కి నిర్వహించారని అన్నారు. మృతుడు నారాయణాపురం రోడ్డులో ఉన్న తన పొలంకు వచ్చి వెళ్లే సమయం తెలుసుకున్నారని అన్నారు. మృతుడి కథలికలను గుర్రాల లక్ష్మన్న, మిగిలిన ముగ్గురికి సమాచారం అందించారని అన్నారు. బొగ్గుల కాల్వ వద్ద మాటు వేసి హత్య చేశారని అన్నారు. మోటార్ సైకిల్‌పై ఉన్న సుధాకం్‌రెడ్డి, ఆయన భార్య ఉండగా భార్యను పక్కకు నెట్టి సుధాకర్‌రెడ్డిని హత్య చేశారని అన్నారు. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఏఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ పర్యవేక్షణలో 48 గంటల్లో కేసును ఛేదించారు. కేసు ఛేదనలో చురుగ్గా వ్యవహరించిన సీఐ, ఎస్ఐలతో పాటు హెడ్ కానిస్టేబుల్ షేక్షావలితో పాటు కానిస్టేబుళ్ళను ప్రత్యేకంగా అభినందించి రివార్డులకు సిఫారస్ చేశారు.

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** విద్యార్థుల తల్లిదండ్రులు నుంచి వేలుకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నా ప్రైవేటు స్కూళ్లు యాజమాన్యం పిల్లలకు మంచి సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందించాలి.కానీ నాణ్యతమైన విద్యను అందించాల్సిన ప్రైవేటు స్కూళ్లు పెద్దకడుబూరు మండలం లో దారి తప్పుతున్నాయి. ముఖ్యంగా పెద్దకడుబూరు మండలంలో 6 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. అందులో ఒకటి రైయిన్ బో స్కూల్. శ్రీ వెంకటసాయి పబ్లిక్ స్కూల్.శ్రీ బాలవికాస స్కూల్ ,కల్లుకుంట గ్రామంలో శ్రీ వివేకానందస్వామి పాఠశాల. చిన్న తుంభళం గ్రామంలో రైయిన్ బో స్కూల్,మరోకటి హెచ్ మురువణీ గ్రామానికి సమీపంలో నాల్గవ మైయిలురాయి వద్ద అక్షర భారతి ఇఎం యుపిపాఠశాల ఉన్నాయి. అయితే ఈ పాఠశాలలో మొత్తం విధ్యార్థులు సంఖ్య 2.273 మంది పిల్లలు చదువుచున్నారు. ఈ పాఠశాల నందు కనీసం విద్యార్థులకు సరియైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్న ధ్యాస యాజమాన్యంకు లేకపోలేదని పిల్లలు తల్లిదండ్రులు అంటున్నారు. స్కూళ్ళకు సరైన భవనాలు లేక పోవడంతో తరగతి గదులపై ఇనుప రేకులతో కప్పి ఉన్న షెడ్లులో పిల్లలను కూర్చోబెడుతున్నారని, అదికాక పిల్లలు కూర్చోడానికి బెంచీలులేక నేలపైనే కూర్చో పెడుతున్నారని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు.అసలే విపరీతమైన ఎండలు. రేకులషెడ్లులో తమ పిల్లలను నేలపై కూర్చోవడం వలన ఎండ వేమికి పిల్లలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని, ఒకొక్క తరగతిలో వందల్లో కూర్చోని ఉన్న పిల్లలు ఎండ రేకుల షెడ్లులో వేడికి తట్టుకోలేక ఉక్కపోతతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలకు వేలు ఫీజులు దండుకుంటున్న ప్రైవేటు స్కూళ్లలో మౌళిక వసతుల లేకుండా నడిపిస్తున్న మండల విద్యాశాఖాధికారులు స్కూల్ యాజమాన్యం పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అలాగే కొన్ని పాఠశాలలకు ప్రభుత్వం నుండి అనుమతులు లేక పోయినా పాఠశాలలను నడిపిస్తున్నా యాజమాన్యం పై మండల విద్యాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా విమర్శ స్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విధ్యాశాఖ అధికారి స్పందించి పెద్దకడుబూరు మండలంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా ప్రవేటుస్కూళ్లు యాజమాన్యం చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా ప్రతి పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు పిల్లలు తల్లిదండ్రులు కోరుతున్నారు.



## రేకులషెడ్లులో.. పిల్లలు ఉక్కిరి బిక్కిరి

- ఫీజుల వసూళ్ళ పై ఉన్నంత ధ్యాస మౌలిక వసతుల పై లేదు..
- మండలంలో ప్రైవేటు సూళ్ల ఇష్టారాజ్యం...

## గ్రౌండ్ ట్రూతింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

### – జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రీసర్వేకి సంబంధించి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న గ్రౌండ్ ట్రూతింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జెసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పిజిఆర్ఎస్‌కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే రెవెన్యూ గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులలో పెండింగ్‌లో ఉన్న వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మంత్రి బి.సి




**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలం ఇటిక్యాల గ్రామ కాపురస్తురాలైన మారం జయమ్మకు గర్భకోశ వ్యాధికి సంబంధించి శస్త్ర చికిత్స కొరకు సి.ఎం రిలీఫ్ ఫండ్ నుండి రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు మౌలిక సవతుల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి రూ. 30,700/- రూపాయల చెక్కును ఆమె మనువడైన హరికృష్ణా రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు టి. పరమేశ్వర రెడ్డి, టి. విశ్వనాథ రెడ్డి మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి



**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలం గోరంపల్లె గ్రామంలో సోమవారం సాయంత్రం 6గంటల సమయంలో ఆవుల విరాట్ యాదవ్ (13) తండ్రి బ్రహ్మయ్య అను యువకుడు తమ ఇంటి వద్ద నీళ్లు పట్టే కరెంటు బోర్డుకు ఉన్న ప్లగ్ తీస్తుండగా ప్రమాదవశాత్తు వైరు తెగి విరాట్‌కు తగలడంతో కరెంటు షాక్‌తో చనిపోయాడని మృతుని తండ్రి బ్రహ్మయ్య ఫిర్యాదు మేరకు కొలిమిగుండ్ల సి.ఐ రమేష్‌బాబు తెలిపారు.

# నెలకొరిగిన వరి పైరు.!


మండలంలో నెలకొరిగిన వరి పైరును చూపిస్తున్న రైతు ఈరమ్మ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** చేతికొచ్చిన వరి పంట వడగండ్ల వాన ప్రతాపానికి నెలకొరిగి రైతుకు దుఃఖని మిగిల్చింది. మండలంలో శనివారం కురిసిన వడగండ్ల వానకు వరి పంట నెలకొరిగిన ఘటనలో సి.బెళగల్ మండల కేంద్రంలో రైతులు మనోవేదన చెందారు.మండలంలో స్థానిక సి. బెళగల్,పలుకుదొడ్డి, కృష్ణదొడ్డి, బూరన్ దొడ్డి, గొల్లల దొడ్డి గ్రామాల రైతులు చెరువు పై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్ లో వచ్చే వర్షాలకు చెరువు నిండితేనే రబీ సిజన్ లో రైతులు వరి పంట సాగు చేస్తున్నారు. అయితే ప్రతి ఏటా లాగే ఈ సంవత్సరం కూడా రబీ సీజన్లో వరి పంట సాగుచేసిన రైతులకు వర్షం ఒక్కింత నష్టం చేకూర్చినట్లయిందని రైతులు మనోవేదన చెందారు. చేతికొచ్చిన పంట పై వర్షం వడగండ్ల తో విభృభించింది,దానితో వరి పంట నెలకొరిగింది. నెలకిగిన పంటను చూసి రైతు గుండె నిండా భారంతో నెలకొరిగిన నీట మునిగిన పంటను కర్రల, తాళ్ల సాయంతో కటి నిలిపే ప్రయత్నం చేస్తున్న దృశ్యాలు మండలంలో చోటుచేసుకున్నాయి.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ● ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి


విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కోట్ల


గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు అన్ని మౌళిక సదుపాయాలు, వారి అవసరాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు, అవసరమైన వసతుల కొరకు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అలేబాద్‌తాండ గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను సోమవారం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల విద్యార్థుల బోధన సిబ్బందితో మాట్లాడి వారి అవసరాలను వివరంగా పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పాఠశాల మౌళిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థులకు అవసరమైన వసతులు, ఉపాధ్యాయుల కొరత వంటి ముఖ్యమైన సమస్యలను ఎమ్మెల్యే కోట్లకు వివరించారు. అనంతరం అంశాలపై ఎమ్మెల్యే కోట్ల స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని ఆశ్రయించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామిచ్చారు. అలాగే విద్యారంగం మరింత అభివృద్ధి చెందేందుకు అవసరమైన నిధుల మంజూరుకు తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు.

**గ్రామసభలో ప్రజలతో ఎమ్మెల్యే ముఖాముఖీ :-** మండల పరిధిలోని సీతమ్మతాండ గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన గ్రామసభకు ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి హజరై గ్రామ ప్రజలు, రైతులతో ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై కీలకసూచనలు చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామపెద్దలు, ప్రజలు గ్రామ సభలో ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

**మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోట్ల :-** మండల పరిధిలోని ఏనుగుమర్రి గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ భర్త దూదేకుల తిరుపాలు సోమవారం ఉదయం 8:00గంటలకు మృతి చెందాడు. మృతి చెందిన సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి గ్రామానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ టిడిపి నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మినారాయణయాదవ్, ఏనుగుమర్రి గ్రామపెద్దలు మోపూరి రామకృష్ణ, జి.సూర్యనారాయణగౌడ్, శంకర్, రాఘవరెడ్డి, మోపూరి చంద్రశేఖర్, కుళ్ళాయప్ప, కరణం మహేంద్ర, కెంచె వెంకటేశ్వర్లు, నాగరాజు, వీరయ్య, ఉదయ్‌సింహ, మనోహర్, కాశీం, మోపూరి రాంభూపాల్, తూర్పునాటి కార్తీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల అర్జీలను గడువులోపు పరిష్కరించండి

### ■ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**ఆదోని, మేజర్ న్యూస్ :** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సంతృప్తి పరిచేలా చూడాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను సబ్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీతగడువులోగా పరిష్కరించాలన్నారు. ఈ ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలను నేరుగా పర్యవేక్షణ చేసే అవకాశం కూడా ఉందన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలోని దరఖాస్తులు వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఆదోని మండలం నెట్టేకల్ గ్రామానికి చెందిన హరిసింగ్ సంబంధించి పొలం నందు విద్యుత్ కనెక్షన్ కొరకు విద్యుత్ శాఖకు ప్రభుత్వం చలానాను డిడి ద్వారా చెల్లించడం ప్రస్తుతం నా యొక్క పొలానికి విద్యుత్ మంజూరు చేయలేదు. విచారణ చేసి విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయాలని కోరారు. ఆదోని మండలంలో తాగునీరు, ఆర్అండ్‌బి రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, క్లీనింగ్, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, వీధి దీపాలు, వృద్ధాప్య వితంతు పింఛన్లు ఇతర మౌళిక సదుపాయాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆదోని మండల కార్యదర్శి లింగన్న అర్జీ సమర్పించారు. ఆదోని మండలం దొడ్డనగేరి గ్రామానికి చెందిన మునిస్వామి సంబంధించి సర్వే నెం.124 సి నందు నివాసం ఉంటున్నాను. ప్రస్తుతం సదరు భూమికి ఇంటి పట్టా మంజూరు చేయాలని కోరారు. కౌతాళం మండలం హాల్వి గ్రామానికి చెందిన శ్రీ పాదారావు సంబంధించి 250బిలో 4.10 ఎకరాల భూమి ఉండగా, సదరు భూమి ఆన్‌లైన్ నందు వేరేవారి పేరు నమోదైనది. అధికారులు విచారణ చేసి ఆన్‌లైన్‌లో నా యొక్క పేరును నమోదు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పద్మజ, డిఎల్‌పిఓ నూర్జాహాన్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ సత్యవతి, ఆర్అండ్‌బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఆర్టీసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీ ఉల్లా, ఉప తహశీల్దారు గుండాల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు సహకరించాలి



వినతిపత్రం అందజేస్తున్న పంచాయతి కార్యదర్శులు

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామ సచివాలయాల పరధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక ఫీడ్‌బ్యాక్ సర్వేకు సచివాలయాల పరధిలోని రెవెన్యూ సిబ్బంది సహకరించేలా కృషి చేయాలని కోరుతూ మండలంలోని పంచాయతి కార్యదర్శులు తహసీల్దారు రవికుమార్,ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్‌లకు సోమవారం వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 701 అర్జీలు ఉండగా 90 శాతం రెవెన్యూ సద్దస్సులు,ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చిన అర్జీలు ఉన్నాయన్నారు. సమస్యలను సకాలంలో పరిష్కరించి పిజిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ సర్వేలో ప్రజాభిప్రా య సేకరణ పూర్తి చేసేలా రెవెన్యూ సిబ్బంది సహకరించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో పంచాయతీకార్యదర్సులుసబియా,వెంకటేశ్వర్లు,ఆదినారాయణ, రాజశేఖర్, ఫైరోజ్,నాగార్జున, రాజేష్,మనోజ్,శేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# అన్నపై తమ్ముడు రాళ్లతో దాడి..కేసు నమోదు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో అన్న చాకలి క్రిష్ట పై తమ్ముడు చాకిలి ఈరన్న రాళ్లతో దాడి చేసి గాయపరిచినట్లు సీఐ విజబాస్కర్ తెలిపారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు చాకలి క్రిష్ణ, చాకలి ఈరన్న అన్నదమ్ములు అయితే వీరికి గంజహళ్లి క్రాస్ రోడ్డులో మూడు సెట్ల స్థలం ఉన్నది. స్థలం విషయంలో ఇద్దరి మధ్య గత కొంతకాలంగా మన స్పర్థలు ఉన్నాయి. అయితే సోమవారం స్థలం దగ్గరకు చాకలి క్రిష్ణ వచ్చాడు. దీంతో అన్నదమ్ములు మధ్య ఘర్షన ఏర్పడింది. దీంతో ఇద్దరి మధ్య వాదోపవాదాలు జరిగాయి. వాదనలు కాస్తా తీవ్రస్థాయికి చేరడంతో ఈరన్న ఆగ్రహంకు లోనై క్రిష్ట పై రాళ్లతో దాడిచేశాడు. దీంతో క్రిష్ట తలకు రక్త గాయామైంది. చిక్సిత నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస పత్రికి తరలించారు. బాధితుడు క్రిష్ట ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఆళ్లగడ్డ ఉపకారాగారం తనిఖీ



మాట్లాడుతున్న ఐదవ అదనపు జిల్లా జడ్జి ఆర్ వి వి ఎస్ మురళి కృష్ణ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని ఉపకారకారాన్ని ఆళ్లగడ్డ ఐదవ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఆర్‌వివిఎస్ మురళీకృష్ణ సోమవారం తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన జైలులోని వసతులు, పరిసరాలను పరిశీలించారు. రిమాండ్ ఖైదీలతో న్యాయవాది ఉన్నారా లేరా అని అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక స్తోమత లేక న్యాయవాదిని నియమించుకోలేని వారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే జైల్లోని లీగల్ ఎయిడ్ క్లినిక్ లోని న్యాయవాది ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. లేదా ఆన్లైన్ నెంబర్ 15100 కు కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు. భోజన వసతులు మరియు వైద్యుధికారి సందర్శనలు జరుగుతున్నాయా అవి బాగున్నాయా అని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరిండెంట్ సెల్వంత్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోండి..12వ వార్డు ప్రజలు



గ్రామ పంచాయితీ అధికారికి వినతిపత్రం ఇస్తున్న 12వ వార్డు కాలనీవాసులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** పట్టణంలోని రామళ్ళకోట రోడ్డులో గల బ్రిడ్జి మొదట్లో నివాసం ఉన్నటు వంటి బలిజ పద్మ అనే మహిళ వంకపోరంబోకు స్థలంలో అక్రమంగా కట్టడాలు చేయడానికి ఆదివారం 23వ తేది జేసిబి ద్వారా తవ్వకాలు జరిపారని, అయితే అక్రమ నిర్మాణాన్ని స్థానిక ప్రజలు అడ్డుకోబోయామని, కాని అక్రమ కట్టడం చేపడుతున్న బలిజ పద్మ, ఆమె కుమారులు మాపై దుర్భాషలాడుతూ, ఎవ్వరికి చెప్పుకుంటారో చెప్పుకోండని, వారి మనుషుల ద్వారా మమ్ముళను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కావున అక్రమంగా చేపడుతున్న కట్టడాన్ని సదరు వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ అధికారులు అడ్డుకోవాలని 12వ వార్డు ప్రజ లు సోమవారం గ్రామ పంచాయితీ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కాలనీవాసులు బి.లక్ష్మిదేవి, బి.జ్యోతి, బి.వెంకటరాముడు, బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా రషీదుల్లా ఎన్నిక



ఎన్నికైన వారిని సత్కరిస్తున్న న్యాయవాదులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా న్యాయ వాది రషీదుల్లా ఏకగ్రీవంగా సోమవారం ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఆనంద్, ఉపాధ్యక్షులుగా నాగన్న, జాయింట్ సెక్రెటరీ ఈజికియా, లైబ్రరీ సెక్రటరీగావెంకన్న, ట్రెజరర్‌గా మురళీకృష్ణ, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీగా రామకృష్ణ నాయుడులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రషీదుల్లా మాట్లాడుతూ అదనపు కోర్టు, సబ్ కోర్టు మంజూరుకు కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిని సీనియర్ న్యాయవాదు లు సత్కరించారు.

# ఆర్డీఎస్ కుడి కాలువకు నిధుల కేటాయించాలి



వినతి పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూ రు,మంత్రాలయం నియోజకవర్గాల్లో సాగు, తాగునీరు అందించాలంటే ఆర్డీఎస్ కుడి కాలువను వెంటనే నిర్మాణం చేపట్టాలని ఆర్డీఎస్ సాధన సమితి అధ్యక్షులు సత్యనా రాయణరెడ్డి, కన్వీనర్లు సిపిఐ రంగన్న, బీసీ బతకన్న, నీలకంఠలు డిమాండ్ చేశారు. సోమప్ప సర్కిల్లో సోమవారం రెండో రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను నిధులు కేటాయించ కపోవడం దారుణమన్నారు. రాయలసీమ పశ్చిమ ప్రాంతం వలసలతో విలువలాడు తుంటే పట్టించుకునే వారు ఎవరు లేరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆర్డీ ఎస్ కుడికాలువను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్‌అహ్మద్, వైసిపి నాయకులు నాగేశప్ప, శివ ప్రసాద్ తదితరులు ఈ దీక్షకు మద్దతు తెలిపారు. అనంతరం రెవెన్యూ శాఖ అధికా రికి వారు వినతిపత్రాన్ని అందించారు.

# గత వైసీపీ పాలనలో చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధికి నోచుకోలేదు



అమ్మవారిని దర్శించుకుంటున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్, న్యూస్ః** గత ఐదేళ్ల వైకాపా పాలనలో నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి ఆలయం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. నందవరం శ్రీ చౌడేవ్వరీ దేవి ఆలయంలో ఈనెల 30వ తేదీ నుండి ప్రారంభంకానున్న ఉగాది బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి దేవాదాయ అధికారులతో సోమవారంనాడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 ,2019 కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాలలో నందవరం చౌడేశ్వరీదేవి ఆలయం అభివృద్ధి కోసం అనేక చర్యలు చేపట్టడం జరిగింది. కానీ గత ఐదేళ్లలో ఆలయంలో కొత్తగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సహచర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో మౌళిక వసతులతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో రాష్ట్రంలోని ఆలయాలను అత్యాధ్మిక టూరిజం కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. నందవరం శ్రీ చౌడేశ్వరీ దేవాలయానికి ఆలయ ధర్మకర్తలు ఈ.ఓ సహకారంతో పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు. ఈ నెల 30 నుండి జరగనున్న చౌడేశ్వరీ అమ్మవారి ఉగాది బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. త్రాగునీరు, ఎలక్ట్రికల్, ట్రాఫిక్, శానిటేషన్ తదితర మౌళిక సదుపాయలను కల్పించాలని అధికారులకు సూచించారు. త్వరలోనే దాతల సహకారంతో దేవాలయానికి ప్రహరీగోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.




మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి బి.సి

**సొంత నిధులతో మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు** : నందవరం గ్రామంలో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సొంత నిధులతో రూ.12 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఆలయంలో ఆర్.డబ్ల్యు.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేసి ఆ ప్లాంట్‌ను తిరిగి పునఃరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆదేశానుసారం ఈ ఏడాది కూడా నందవరం చౌడేశ్వరీదేవి ఆలయంలో ఉగాది బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఉప కమీషనర్ కామేశ్వరమ్మ తెలిపారు. ఈ నెల 30వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు 7రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో 30వ తేదీ ఆదివారం ఉదయం గణపతి పూజతో మొదలై 5వ తేదీ శనివారంనాడు వసంతోత్సవంతో ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి, వెంగన్న, ఎంపిడిఓ రమణ, ఈ.ఓ సతీష్ కుమార్ రెడ్డి, సి.ఐ మంజునాథ్ రెడ్డి, ఎస్.ఐ వెంకటసుబ్బయ్య, విద్యుత్‌శాఖ ఎ.ఈలు గజ్జెప్ప, శ్రీనివాసులు, ఆర్.డబ్ల్యు.యు.ఎస్ డి.ఈ, ఎ.ఈ , ఆర్.అండ్.బి డి.ఈ సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై రేపు సీపీఎం ధర్నా

◆ జయప్రదం చేయాలని సీపీఎం నాయకుల పిలుపు



ధర్నా కరపత్రాలతో సీపీఎం నాయకులు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోని పట్టణంలోని ప్రజా సమస్యల పరిష్కారాల కోసమే బుధవారం రోజున సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టనున్నట్లు సీపీఎం పట్టణ కార్యదర్శి లక్షన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, ముక్కన్న, తిప్పన్నలు పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలోనే మొట్ట మొదటి మున్సిపాలిటీగా, దాదాపు 160 సంవత్సరాల సుధీర్ఘ చరిత్రకలిగిన పట్టణంగా ఆదోని ఎంతో పేరుగాంచిందని పేర్కొన్నారు. ఒకప్పుడు సెకండ్ బొంబాయిగా ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆదోని పట్టణంలో ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్లనైతేనేమి, ఎన్నికైన ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగానైతే నేమి ఆదోనిలోని పరిశ్రమలన్నీ మూతపడటంతో వేలాదిమంది ఉపాధి కోల్పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ పట్టణంలోని సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తిష్టవేసి ఉన్నాయని తెలిపారు. అందుకే ప్రజల పక్షాన నిలబడటంతో పాటు పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు చేపడుతున్న ధర్నాలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సీపీఎం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణ కమిటీ సభ్యులు వీరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై దాడిచేసిన బాధ్యులను కఠినంగా శిక్షించాలి

వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః కోడుమూరు పట్టణంలోని ఎస్సి వసతి గృహంలోని విద్యార్థులపై దాడిచేసిన బాధ్యులను కఠినంగా శిక్షించాలి ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు దాదిపోగు నవీన్‌మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం పాత్రికేయులతో మాట్లాడుతూ కర్నూలు జిల్లా, కోడుమూరు పట్టణంలోని ప్రీ మెట్రిక్ హాస్టల్ నందు పదవ తరగతి విద్యార్థి తోటి 7, 8వ తరగతులు చదువుతున్న విద్యార్థులపై వారం క్రితం విచక్షణరహితంగా దాడి చేయడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నామన్నారు. విద్యార్థులను విచక్షణరహితంగా దాడి చేసిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎమ్మార్పిఎస్ నాయకులు టైలర్ రాముడు, పెద్ద రంగడు, మద్దిలేటి, అయ్యన్న, చిన్నమద్దిలేటి తదితరులు ఉన్నారు.

# మండలంలో వేరు వేరుగా పిజిఆర్ఎస్ నిర్వహణ


ప్రజల నుండి వినతులను స్వీకరిస్తున్న ఇంచార్జి తహశీల్దార్

**సి.బెళగల్ మేజర్ న్యూస్:** మండలంలో వేరు వేరుగా పిజిఆర్ఎస్ అధికారులు నిర్వహించారు. తహశీల్దార్ కార్యలయంలో ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తమ్ముడు ప్రజలనుండి వినతులు స్వీకరించారు. ఈయనతో పాటు ఈఓఆర్డి. ఈశ్వరయ్య స్వామి, అగ్రికల్చర్ అధికారులు మాత్రమే హాజరయ్యారు. అటు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాణెమ్మ పిజిఆర్ఎస్‌లో వినతులు స్వీకరించారు స్థానిక సి. బెళగల్ గ్రామ ప్రజలు సిసి రోడ్డు,త్రాగునీరు అందించాలని ఎంపీడీఓ రాణెమ్మ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్లీఎస్ అధికారి గోనెనాయక్, పిఆర్ అధికారి ప్రకాష్,హౌసింగ్ అధికారి సుమంత్, ఉపాధి హామీ ఏపీఓ. రామన్న మాత్రమే పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారుల గైహాజరు పై


ఎంపీడీఓ కు వినతులను అందిస్తున్న సి. బెళగల్ గ్రామ మహిళలు

ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పిజిఆర్ఎస్ కు రెవిన్యూ కు సంబంధించిన భూ సమస్యల పై ఐదు దరఖాస్తులు అందినట్టు ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తమ్ముడు తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్ సీజ్..ఇద్దరి పై కేసు నమోదు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల పరిధిలోని తిప్పనూరు గ్రామ సమీపంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు. తిప్పనూరు దగ్గర ఉన్న హంద్రీనది నుంచి అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో హంద్రీనదిలో కాపుకాచి అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకోని సీజ్ చేయడమే గాక ట్రాక్టర్ యజమాని రఘువేంద్ర, తో పాటు మరో వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ విజయబాస్కర్ మాట్లాడుతూ అధికారుల


గోనెగండ్ల పోలీసులు సీజ్ చేసేని ఇసుక ట్రాక్టర్

అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గోనెగండ్ల మండలంలో ప్రభుత్వం గుర్తి ఉంచిన ఇసుక రీచ్ లేదని ఈ ప్రాంతంలో ఉన్న వారు ఇసుక కావాలంటే కోసిగి మండలం గుడికంబాల నుంచి అధికారుల అనుమతితో తీసుకోవాచ్చునని అన్నారు. అంతేగాని హెచ్ కైరవాడి, గంజహళ్లి, తిప్పనూరు, వేముగోడు, పుట్టపాశం. గ్రామాల దగ్గర ఉన్న హంద్రీనదిలో అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గత వారం రోజుల క్రితం గంజహల్లి హంద్రీనది దగ్గర అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను సీజ్ చేశామని తెలిపారు. మండలం లోని హంద్రీనది గ్రామాలలో ఇసుక ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అందుకు గాను టీమ్లు కూడా ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు.

# క్షయ వ్యాధి నిర్మూలన రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం

**కమ్యునిటీ హెల్త్ సెంటర్ మెడికల్ అధికారి డాక్టర్ ఎం.బాలచంద్రారెడ్డి**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్షయ వ్యాధి నిర్మూళన రాష్ట్రంగా మనమందరం తీర్చిదిద్దాదామని కమ్యునిటీ హెల్త్ సెంటర్ మెడికల్ అధికారి డాక్టర్ ఎం.బాలచంద్రారెడ్డి అన్నారు. క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక సిహెచ్‌సి కేంద్రం నందు క్షయ వ్యాధి అవగాహన సదస్సు, ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి పూర్తిగా నయమౌతుందని, క్రమం తప్పకుండా మందులు వాడాలని, మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని రెండు సంవత్సరాలపాటు క్రమంతప్పకుండా తీసుకోవాలని, క్షయ వ్యాధిగ్రస్తుడిపై రెండు సంవత్సరాలపాటు పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీబి యూనిట్ మెడికల్ అధికారి శ్రీధర్‌రెడ్డి, వైద్యులు డాక్టర్ తులసి, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్



ర్యాలీ చేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది

రంగస్వామి, డాక్టర్ సాహిత్యజయరాం, ఫార్మసీ అధికారులు స్వర్ణలత, కృష్ణమూర్తి, ల్యాబ్ టెక్నిషియన్ రోజమ్మ, రామలక్ష్మి, ఎస్‌టిఎస్ కుందా వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్సులు, సిహెచ్‌ఓస్, ఏఎన్‌ఎంస్, ఆశావర్కర్లు, సెక్యూరిటీ సిబ్బంది, ఎఫ్ఎన్‌ఓలు పాల్గొన్నారు.

# పోటాపోటీగా బార్ అసోసియేషన్ కార్యవర్గ పదవులకు నామినేషన్లు

**కర్నూలు లీగల్ మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ పదవులకు పోటా పోటీ నామినేషన్లు దాఖలయ్యాయి. బార్ అసోసియేషన్ అధ్యక్షపదవి కోసం బి.మురళిమనోహర్, ఆర్. ఎం సంపత్ కుమారి, పి. హరినాథ్ చౌదరి, ఉపాధ్యక్ష పదవికి ఎం. త్రివిక్రమ్, ప్రధాన కార్యదర్శి పదవి కి ఎం. ఆంజనేయులు, వి కృష్ణమూర్తి, ఎం. వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ పదవి కి ఎం. బాలసుబ్రమణ్యం,



బి కె. నాగరాజు,కోశాధికారి పదవి కి ఎం. గౌతమ్, లైబ్రరీ సెక్రటరీకి పి. చంద్రశేఖర్, ఎస్ ఎం సఫత్, క్రీడా కార్యదర్శి బెస్త సుధాకర్,మహిళా ప్రతినిధి పదవికి హెచు. కే అరుణ లు తమ నామినేషన్స్ ఎన్నికల అధికారులు జి.విజయ్‌కుమార్,కే. మోహన్ బాబు, కే రంగనాథ్, సి. ప్రభాకర్ రెడ్డిల వద్ద దాఖాలు చేశారు. మంగళవారం నామినేషన్ ఉపసంహారణతర్వాత పోటీలో ఉన్నా పదవులకు ఈ నెల 27తేది ఉదయం నుండి పోలింగ్ నిర్వహించడం సాయంత్రం ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెంటనే ప్రకటిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు.

# నిర్లక్ష్యం చేస్తే క్షయవ్యాధి ప్రాణాంతకమవుతుంది

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నిర్లక్ష్యం చేస్తే వ్యాధి తీవ్రత పెరిగి క్షయవ్యాధి ప్రాణాంతకమవుతుందని వైద్యులు సూచించారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో క్షయవ్యాధి కారక సూక్ష్మజీవిని కనుగొన్న డా.రాబర్ట్ కాక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి నుంచి మెయిన్ బజార్ మీదుగా పాతబస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులుమాట్లాడుతూ క్రమం తప్పకుండ మందులు వాడితే క్షయవ్యాధి పూర్తిగా నయమవుతుందన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో క్షయవ్యాధి సోకిన వారు ఉచితంగా మందులను పొందవచ్చునన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో వ్యాధి నిర్ధారణకు పరీక్షలను ఉచితంగా చేయించుకొనవచ్చునన్నారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యాధిగ్రస్తులు క్షయ నుంచి విముక్తి పొందాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు శబన, సుజాత, రాధికా జ్యోతి, రెడ్డి కిషోర్, చంద్ర శేఖర్ రెడ్డి, మా భాష, ఎంపీ హెచ్ ఇ ఓ, రాష్ట్ర ఎన్జీవో అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి.దస్తగిరి రెడ్డి, సిబ్బంది గౌరీ,పవన్, సూపర్ బజార్లు అర్చన, శాంతి, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.


రాబర్ట్ కాక్‌కు నివాళులర్పిస్తున్న వైద్యాధికారులు

# పాల సేకరణ ధర పెంపు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సమితి తీసుకున్న నిర్ణయం ప్రకారం మార్చి 16వ తేదీ నుంచి పాడి రైతులకు పాల సేకరణ ధర పెంచారు. పాడి రైతులకు పశు పోషణ సంబంధించి అన్ని ధరలు పెరిగినందున ఈ విషయాన్ని గుర్తించి రైతులకు పాల సేకరణ ధరను పెంచుతూ నిర్ణయం తీసుకుందని కర్నూలు జిల్లా మిల్క్ యూనియన్ ఛైర్మెన్ ఎస్ వి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎస్ వి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గేదె మరియు ఆవుపాల ఉత్పత్తిదారులకు ఈ పెరిగిన ధరలు వర్తించనున్నాయని. పాల సేకరణ ధరను కేజీ వెన్న( కేజీ ఫ్యాట్)శాతం ఆధారంగా గేదె పాలకు కిలో 740 రూపాయల నుంచి 760 రూపాయలు గాను.. ఆవుపాల ధరను ఒక రూపాయి చొప్పున పెంచబడిందని, పెరిగిన పాల సేకరణ ధరలు కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, జిల్లాల్లో పాలు పోస్తున్న రైతులందరికి వర్తిస్తాయన్నారు.

# గణితం పరీక్షకు భారీగా గైర్హాజరు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ నిర్వహిస్తున్న పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు సి.బెళగల్ భారీగా గైర్హాజరైనట్టు సమాచారం. మండలంలో గురుకుల బాలుర, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏపీ మోడల్, కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరీక్ష కేద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం గణితం పరీక్షకు కొత్తకోట కేంద్రంలో మొత్తం ఐదు మంది విద్యార్థులు పరీక్షకు డుమ్మా కొట్టారు. ఇటు మండల కేంద్రంలోని మూడు కేంద్రాలలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ముగ్గురు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిది మంది, ఏపీ మోడల్ స్కూల్ లో ఇద్దరు చొప్పున విద్యార్థులు పరీక్షకు గైహాజరయ్యారు. ఇందులోమండల వ్యాప్తంగా మొత్తం పంతొమ్మిది మంది విద్యార్థులు కాగా అందులో ప్రయివేట్ విద్యార్థులు పది మంది, రెగ్యులర్ తొమ్మిది మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు సమాచారం.

# 104 వైద్య సేవల కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలం లోని డి.కొత్తపల్లె గ్రామంలో జరుగుతున్న 104 వైద్య సేవల కార్యక్రమాన్ని 104 జిల్లా నోడల్ అధికారి జగధీస్ చంద్రారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. వైద్య సేవలు,మందులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని డి.వనిపెంట, ముత్యాలపాడు 1,2,ఆరోగ్య ఉపకేంద్రాలను తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. ఎన్‌సిడి సిడీ సర్వే వేగవంతం చేసి ఈ నెలాఖరు కల్లా సర్వే పూర్తి చేయాలని, లక్షసాధనలో వెను కబడిన సిబ్బందికి ఆయన తగు సూచనలు చేసారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికా రులు వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు,సిహెచ్‌ఓలు,ఆరోగ్య,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణంలో లిటిల్ ప్లానెట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ ఆకట్టుకుంది. పాఠశాల విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో స్టేజ్ ఫియర్ పోగొట్టడం వారిలో ఉన్న ప్రతిభ ను ప్రోత్సహించడానికి మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపా ల్ మణి మాధురి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యంఈఓ ఆంజనేయులు, పట్టణ సీఐ శ్రీనివాసులు తదితరులు హాజరైయ్యారు. పాఠశాల విద్యార్థి, విద్యార్థుల్లో రెండు విభాగాలుగా విభజించి విద్యార్థులకు ఉపయోగకరమైన వివిధ భావన బోధన ,మొబై ల్ వాడకం, టీం వర్క్ ,మార్కుల వత్తిడి అంశాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులతో ఇలాంటి మాక్ అసెంబ్లీ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్న లిటిల్ ప్లానెట్ విద్యార్థులు

## శ్రీ సీతారాముల కళ్యాణానికి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆహ్వానం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని పసుపల గ్రామంలో ఏప్రిల్ 7వ తేదీన నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డికి పసుపల గ్రామ టీడీపీ నాయకులు ఆహ్వానించారు. గ్రామంలో ఏప్రిల్ 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మంత్రి బి.సిని ఆహ్వానించారు.



## పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 62 ఫిర్యాదులు



ఫిర్యాదుదారుల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా కేంద్రంలోని బొమ్మలసత్రం వద్దనున్న జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిర్యాదిదారుల నుంచి ఎస్పీ అర్జీలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తి స్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫిర్యాదిదారుల పట్ల సానుకూలంగా స్పందించి చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని మరలా పునరావృత్తం కాకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, సివిల్ తగాదాలు, అత్తారింటి వేధింపులు, తదితర సమస్యలకు సంబంధించిన అర్జీలు అందినట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి రాలేని వారు మీ దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌లలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏసీపీ మంద జావళి ఆల్ఫోన్స్, జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, పాల్గొన్నారు.

## ఉన్నత చదువుల్లో మంచి ర్యాంకులు సాధించాలి : జేసీ



విద్యార్థులకు ల్యాప్‌టాప్ అందిస్తున్న జేసీ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ప్రొఫెషనల్, ఉన్నత చదువుల్లో విభిన్న ప్రతిభావంతులు మంచి ర్యాంకులు సాధించి భవిష్యత్తులో స్థిరపడాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య అన్నారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్‌లో ఉన్న సునయాన ఆడిటోరియం నందు విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు 13ల్యాప్‌టాప్‌లను 12మందికి అందచేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్‌లను వినియోగించుకుని సాంకేతికతకు అనుగుణంగా ప్రొఫెషనల్ కోర్సుల్లో నైపుణ్యం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ వెంకట నారాయణమ్మ, విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు రాయిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులుగా నవీన్



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులుగా ఆడిమి నవీన్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సంఘం అధ్యక్షులు చుంచ రంగస్వామి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ అవకాశం కల్పించిన పద్మశాలి సంఘం పెద్దలకు నవీన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు విశ్వనాథ్ రమేష్, గుడి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ రోడ్ల పనులు 100 శాతం పూర్తి

### – జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా ప్రారంభించిన రోడ్ల నిర్మాణ పనులు వందశాతం పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ రాజకుమారిఅన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ డీఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్అండ్‌బి రోడ్లకు ఉన్న ప్యాచ్‌హోల్స్‌ను జిల్లాలో వందశాతం పూర్తి చేయడం, అదే విధంగా పంచాయతీ రోడ్లకు సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సీసీ రోడ్లను 96శాతం పూర్తి చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారని ఇందుకు సంబంధించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి నిర్దేశించిన 75లక్షల పనిదినాల లక్ష్యంలో ఇప్పటి వరకు 73లక్షల పనిదినాలు కల్పించామని పెండింగ్‌లో ఉన్న లక్ష్యాన్ని అధిగమించి ఉపాధి వేతన దారులకు పనులు కల్పించడంలో ఎంపీడీఓలు, క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పి4 సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్న నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ అధికారులను, ఎంపీడీఓలను ఆదేశించారు. శ్రీశైలంలో జరిగే ఉగాది ఉత్సవాలకు కర్నాటక నుంచి వచ్చే భక్తులకు మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ, ఆత్మకూరు ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. కోవెలకుంట్ల, దొర్నిపాడు, గోస్పాడు మండలాల్లో పంట నష్టం అంచనాలను గుర్తించి నివేదికలను సిద్ధం చేయాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

# ప్రజా ఫిర్యాదులను త్వరగా పరిష్కరించండి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై విచారణ జరిపి సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని టుటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 94 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి త్వరితగతిన సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. భాదితుల ఫిర్యాదులలో కొన్ని వాటర్‌ప్లాంట్ ఫిట్టింగ్ చేస్తామని చెప్పి రూ. 1లక్ష తీసుకుని కర్నూలుకు చెందిన వారిష్ వాటర్ టెక్ మున్నా మోసం చేశాడని మద్దూరు నగర్‌కు చెందిన రామ్మూర్తి ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి కర్నూలుకు చెందిన సూర్య మధుసూదన్ రావు రూ. 6. 50లక్షలు తీసుకుని మోసం చేశాడని వెంకటరమణ కాలనీకి చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.



బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ

## ఘనంగా శ్రీమాన్యా సుధ వేడుకలు



మాట్లాడుతున్న మఠం పీఠాధిపతి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఆధ్వర్యంలో శ్రీ మాన్యసుధ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతి శ్రీమాన్యసుధ అనువాదం నిర్వహించారు. ఈ మహోత్సవం మఠం స్వామిజీ శ్రీ సుజాయనిధి స్వామిజీ, విశ్వ ప్రసన్న తీర్థస్వామిజీ సమక్షంలో మహోత్సవం జరిగింది. అనంతరం రాఘవేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిప తులందరిని సత్కరించారు. న్యాయసుధలో పాల్గొన్న విద్యార్థులకు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పతిఅవార్డు గ్రహీత గిరిజచర్, బంధా చర్, వెంకటేష్ ఆచారి, ఎఏఓ మాధవశెట్టి, మేనే జర్ వెంకటేష్ జోషి, సురేష్, ఐపి నరసింహా, వ్యాసరాజా ఆచార్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

## తెదేపాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే గౌరు



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. సోమవారం కల్లూరు అర్బన్ 30వ వార్డు షరీన్ నగర్ వైసిపి పార్టీకి చెందిన ముఖ్యమైన 10కుటుంబాలు ఎమ్మెల్యే గౌరుచరిత రెడ్డి, ఉమ్మడి జిల్లాల టిడిపి సీనియర్ నాయకులు, నందికోట్కూరు టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డిల సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. వీరందరికి గౌరు దంపతులు పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు సుమన్, కృష్టఫర్, అబ్రహం, బుజ్జి, కిరణ్, శేషు, రాజు, రమేష్, వంశీలు చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కల్లూరు అర్బన్, కన్వీనర్ పెరుగు పురుషోత్తంరెడ్డి, వీరేంద్రకుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఇచ్చిన స్టేను ఇంప్లిమెంట్ చేయాలి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** మార్కాపురం, తడకనపల్లె గ్రామాల్లో చౌక(రేషన్) దుకాణం(పౌర సరఫరాల సంస్థ)కు సంబంధించి కోర్టు ఇచ్చిన స్టేను ఇంప్లిమెంట్ చేయాలని మాజీ ఎమ్మెల్యే,నంద్యాల వైసిపి జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి జెసిని కోరారు. సోమవారం కాటసాని రాంభూపాల్‌రెడ్డి నాయకులతో కలిసి ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి నవ్యను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.



జెసికి వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి